కంచ గచ్చిబౌలి భూముల్లో పనులకు బ్రేక్

ఏడు వరకు ఆపండి

హైకోర్టు ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని చెట్ల నరికివేత, ఇతర పనులను ఈనెల ఏడు వరకు నిలిపివేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. సర్వే నెం.25లో 400 ఎకరాలను టీజీఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం 2024 జూన్ 26న జీవో 54 జారీ చేసింది. దీనిని వాటా ఫౌండేషన్, శ్రీనివాసరావు ఇతరులు సవాల్ చేస్తూ పిటిషన్లు వేశారు. గురువారం మరో రెండు పిల్స్ దాఖలయ్యాయి. బుధవారం ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయలేదనీ, గురువారం కూడా చెట్లను కొట్టేశారంటూ అనుబంధ పిటిషన్లను కూడా దాఖలైంది. వీటిలో ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. కౌంటర్ వేయాలని ఆదేశించింది. విచారణను ఈ నెల ఏడుకి వాయిదా వేస్తూ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన బెంచ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ లాయర్ అభిషేక్ సింఘ్వీ, ఏజీ సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వం తరఫున వాదిస్తూ, ఇదే అంశంపై సుప్రీంకోర్టు విచారణ జరిపిందనీ, గడువు ఇస్తే కౌంటర్ వేస్తామని చెప్పారు. సుప్రీం కోర్టు ముందు వివాదం ఉన్న నేపథ్యంలో అప్పటివరకు విచారణను వాయిదా వేయాలని కోరారు. అది

ఫారెస్ట్ ల్యాండ్ అనేందుకు ఆధారాలు లేవన్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, ఐదు లక్షల ఉద్యోగాల లక్ష్యంగా ఆ భూములను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పిటిషనర్ తరపు సీనియర్ లాయర్ నిరంజన్‌రెడ్డి వాదిస్తూ, చెట్లను కొట్టివేయరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ గురువారం కూడా చెట్లను కొట్టేశారని చెప్పారు. వాటి ఫొటోలు తీస్తున్న విద్యార్థులను అరెస్ట్ చేశారన్నారు. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని రాష్ట్రాన్ని కేంద్రం కోరిందని అదనపు సొలిసిటర్ జనరల్ చెప్పారు. పోలీసులు దాడులకు పాల్పడతు న్నారని విద్యార్థుల లాయర్ చెప్పారు. విచారణ ఈ నెల ఏడుకి వాయిదా పడింది. అప్పటి వరకు పనులు ఆపాలని ఆదేశించింది.

ఖురాన్ స్ఫూర్తితో పని చేయడం లేదు రాష్ట్ర వక్ఫ్ బోర్డుపై హైకోర్టు ఆగ్రహం రివ్యూ పిటిషన్ దిస్మిస్ చేస్తూ తీర్పు

రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు, పిటిషనర్ల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. పవిత్రమైన ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని వ్యాఖ్యానించింది. పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డుతోపాటు పిటిషనర్ కూడా ఖురాన్ స్ఫూర్తితో పనిచేయలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఖురాన్‌లోని అంశాలను చదివేటప్పుడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక పాదరక్షలు విడిచి చెప్పారు. అప్పుడే పై విధంగా వ్యాఖ్యానించారు. పిటిషనర్ కూడా ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారన్నారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయడం లేదంటూ పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి అందులోని అంశాలను ఉటంకించారు. వక్ఫ్ బోర్డుపై గతేడాది హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అప్పటి విచారణ సందర్భంగా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని 2023లో హైకోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. దీనిపై నిర్వహణ కమిటీ వేయాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. దారుషిఫా ఇబాదత్‌ఖాన్ స్వాధీనం చేసుకుని ముస్లింలలోని అన్ని వర్గాలతో కమిటీని ఏర్పాటు చేయాలన్న తమ ఉత్తర్వులను అమలు చేయని వక్ఫ్ బోర్డు తీరును ఆక్షేపించింది. ఇబాదత్‌ఖాన్‌ను స్వాధీనం చేసుకుని షియా, ఇమామియా, అషరీ, అక్బరీ, ఉసులీ.. లకు సమాన ప్రాతినిధ్య కల్పిస్తూ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయాలనే తీర్పును తిరిగి సమీక్ష చేయాలని వక్ఫ్ బోర్డులోని గత కమిటీ సభ్యుడైన మీర్ హస్నయిన్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పింది.

కేసీఆర్‌పై రైల్‌రోకో కేసు కొట్టివేత

తెలంగాణ ఉద్యమ సమయంలో 2011లో కేసీఆర్‌పై నమోదైన రోల్‌రోకో కేసును హైకోర్టు కొట్టేసింది. తనపై అన్యాయంగా కేసు నమోదు చేశారంటూ కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ పూర్తి చేసి గురువారం తీర్పు చెప్పారు. కేసీఆర్ రైల్ రోకోకు పిలుపు ఇచ్చారని మాత్రమే ఫిర్యాదులో ఉందనీ, సాక్షులు కూడా ఆ విషయాన్నే చెప్పారనీ, కేసీఆర్ రైల్‌రోకోలో పాల్గొన్నట్టుగా ఎవ్వరూ చెప్పలేదనీ, అందుకే ఆయనపై కేసును కొట్టేస్తున్నట్టు తీర్పులో పేర్కొన్నారు.

పెంచిన ఫీజుల కోసం ఒత్తిడి వద్దు

పీజీ మెడికల్ కోర్సులకు 2023-25 సంవత్సరాలకు పెంచిన ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని పీజీ మెడికల్ కాలేజీలకు హైకోర్టు గురువారం ఆదేశించింది. గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన మేరకు చేయాలని యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన డివిజన్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. పీజీ మెడికల్, డెంటల్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు రూ.5.8 లక్షల నుంచి రూ. 24 లక్షలు, కన్వీనర్ కోటా సీట్లకు రూ.3.2 లక్షల నుంచి 7.75 లక్షలకు ప్రభుత్వం పెంపుదల చేసింది. 2020-23 మధ్య కాలంలో కూడా ఫీజులను పెంపుదల చేయడాన్ని సవాల్ చేసిన కేసులోని ఉత్తర్వులు ఇప్పుడు కూడా అమలు చేయాలంటూ పలువురు విద్యార్థులు వేసిన పిటిషన్లపై విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు సాయంపై..

రైతుల ఆత్మహత్యల ఘటనలపై అందిన ఫిర్యాదుల విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. రైతు ఆత్మహత్య కుటుంబాలకు విచారణ చేయవలసిన త్రిసభ్య కమిటీ తీవ్ర జాప్యం వల్ల, అసలు విచారణ చేయకపోవడంతో బాధిత కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందంటూ రైతు స్వరాజ్య వేదిక తరపున రాష్ట్ర కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి పిల్ దాఖలు చేశారు. రాష్ట్రంలోని 23 జిల్లాలకు చెందిన 200 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారనీ, ఈ మేరకు మృతుల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నారనీ, ప్రభుత్వ అధికారులు వారిని 421, 194 జీవోల ప్రకారం గుర్తించటం లేదని పిటిషనర్ వాదన. ప్రభుత్వం త్రి సభ్య కమిటీ ద్వారా విచారణ జరిపించి బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రూ.6 లక్షలు సాయం అందించాలన్నారు. పిల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. నాలుగు వారాల్లో పూర్తి వివరాలతో ప్రభుత్వ కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. పిటీషనర్ తరపున న్యాయవాది వసుధ నాగరాజ్ వాదించారు.

త్వరలో 10 లక్షల మంది కురుమలతో బహిరంగసభ

- రాష్ట్రంలో 5 లక్షల కురుమలే ఉన్నట్టు చూపటం దారుణం : బీజేపీ రాష్ట్ర నాయకులు బండారు విజయలక్ష్మి, తాదూరి శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కులగణనలో ప్రభుత్వం రాష్ట్రంలో ఐదు లక్షల మంది కురుమలే ఉన్నట్టు చూపటం దారుణమని బీజేపీ రాష్ట్ర నాయకులు బండారు విజయలక్ష్మి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాదూరి శ్రీనివాస్ విమర్శించారు. త్వరలో 10 లక్షల మందితో పరేడ్‌గ్రౌండ్‌లో 10 లక్షల మంది కురుమలతో బహిరంగ సభ నిర్వహించి తమ సత్తా ఏంటో నిరూపిస్తామని ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందం ఆనంద్‌గౌడ్ అధ్యక్షతన కురుమ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందులో కురుమల సమస్యలు, రాజకీయ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే రెండో విడత గొర్ల పంపిణీ చేస్తామని హామీనిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. కులగణనలో కురుమల సంఖ్యను కేవలం 5 లక్షలుగా చూపటాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలో కురుమలు 30 లక్షలకుపైగా ఉన్నారని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చీర శ్రీకాంత్, మహేశ్‌కురుమ, ప్రధాన కార్యదర్శులు నందనం దివాకర్, ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాటే, రాష్ట్ర కార్యదర్శి ప్యారసాని వెంకటేశ్, కోశాధికారి ఆకారం రమేశ్, అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్, కార్పొరేటర్ చీర సుచరిత, మోంద్రా సంగీత, మంత్రి కళావతి, మాజీ కార్పొరేటర్ దేవర శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు మెయిల్

- తనిఖీలు చేసిన పోలీసులు
- బాంబు లేనట్టుగా నిర్ధారణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి గురువారం బాంబు బెదిరింపు వచ్చింది. కలెక్టరేట్‌ను పేల్చేస్తామని ఓ ఆగంతకుడు మెయిల్ పెట్టాడు. దాంతో కలెక్టర్ గౌతం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే బాంబు స్క్వాడ్ పోలీస్ బృందాలు కలెక్టరేట్‌కు చేరుకుని మూడు ఫ్లోర్స్‌ను తనిఖీ చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంతోపాటు కాంపౌండ్ వాల్ చుట్టూ తనిఖీ చేశారు. అనంతరం బాంబు బెదిరింపు తప్పుడు సమాచారం అని కలెక్టర్‌కు పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపుపై తదుపరి విచారణ చేయాలని వారిని కలెక్టర్ ఆదేశించారు. మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపించారు అనే అంశంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా, కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు మెయిల్ నేపథ్యంలో ఉన్నతాధికారులు అత్యవసర సమావేశమయ్యారు. కరీంనగర్‌కు చెందిన మావోయిస్టు లక్ష్మణరావు పేరిట మెయిల్ వచ్చింది. అందులో చివరిగా అల్లాహు అక్బర్ అనే నినాదం ఉండటం గమనార్హం. తనిఖీల నేపథ్యంలో కలెక్టరేట్ ఉద్యోగులను 3 గంటలకే బయటికి పంపించినా భారీ వర్షం కారణంగా కలెక్టరేట్ ఆవరణలోనే ఉండి వర్షం కాస్త తగ్గుముఖం పట్టిన తర్వాత వెళ్లిపోయారు.

పాత బార్ల స్థానంలో కొత్త బార్లకు లైసెన్స్‌లు

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు ఈ నెల 26 చివరి గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత సర్కార్ హయాంలో (2020లో) అనుమతిచ్చిన 40 బార్లకు కొత్తగా ఆబ్కారీ శాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కమిషనర్ చేవూరి హరికిరణ్ బార్ల పునరుద్ధరణకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆసక్తి గలవారు ఈ నెల 26 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుకు రూ. లక్షతో పాటు మండలాలు, పట్టణాలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల వారీగా గరిష్టంగా రూ.42 లక్షల వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. లైసెన్స్ ఫీజు చెల్లించడంలో జాప్యం తదితర కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగేండ్లలో 40 బార్ల లైసెన్స్‌లను ఎక్సైజ్ శాఖ రద్దు చేసింది. సర్కార్ ఆదేశాల మేరకు ఆదాయం సమకూర్చుకునేందుకు తిరిగి వాటిని పునరుద్ధరిం చాలని నోటిఫికేషన్ జారీ చేసినట్టు సమాచారం. జిల్లాల వారీగా.... ఆదిలాబాద్‌లో 5, కరీంనగర్‌లో ఒకటి, వరంగల్‌లో 4, ఖమ్మంలో 2, నల్లగొండలో ఒకటి, మహబూబ్‌నగర్‌లో 5, మెదక్‌లో ఒకటి, నిజామాబాద్‌లో 4, రంగారెడ్డిలో రెండు బార్లు ఉన్నాయి.

ఆశాలకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

పదోన్నతులు, బీమా తదితర సమస్యలు పరిష్కరించాలి

వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశావర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలనీ, పదోన్నతులు, బీమా, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి హైదరాబాద్‌లో వైద్యారోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం సమర్పించారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఆశావర్కర్ల నిరవధిక సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీల విషయమై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కల్పించాలని అనేకసార్లు విజ్ఞప్తులు చేసినట్టు చెప్పారు. 2024 ఫిబ్రవరిలో, జులైలో, డిసెంబర్‌లో నిర్వహించిన ధర్నాల సందర్భంగా రూ.50 లక్షల బీమా, పదోన్నతులు, మట్టి ఖర్చులకు రూ.50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామనీ, టార్గెట్స్, పదోన్నతులు కల్పిస్తామనీ కమిషనర్ హామీ ఇచ్చారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఏఎస్ఎం, జీఎస్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎస్ఎం, జీఎస్ఎం పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలనీ, వెయిటేజీ మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె, మ్యానిఫెస్టో, ధర్నాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బీమా రూ.50 లక్షలు, మట్టి ఖర్చులకు రూ.50 వేలు అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు నిర్ణయిస్తూ, ఏఎన్సీ, పీఎన్సీ తదితర టార్గెట్స్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని కమిషనర్ ముందు డిమాండ్ పెట్టారు. ఆశాలకు రక్షణ కల్పించాలనీ, డ్యూటీలు వేసే సందర్భంగా వెహికల్‌తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు ఆశావర్కర్లకు సంబంధించిన పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
GHMC
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారి కార్యాలయం, డివిజన్-14, జోనల్‌ఎం, 5వ అంతస్తు, అపిజ్ పార్కింగ్ కాంప్లెక్స్, హైదరాబాద్

ప్రకటన

రిఫరెన్స్ నెం.01/ఇఇ/సి14/జెడ్‌ఎం/సికెడ్/2025-26 తేదీ: 02.04.2025

ఒక సంవత్సరం 01-04-2025 నుండి 31-03-2025 వరకు కాలవ్యవధి కొరకు ఆర్డర్ మస్‌క్విటోస్ కొరకు మస్‌క్విటోస్ ఎలిమినేటింగ్ స్ప్రేయర్ కొరకు కోటేషన్లకు అర్హత్న. టెండరు ప్రకటన/ బిడ్ నిబంధన తేదీ: 03.04.2025 మ.3.00గం.లకు. బిడ్ సమర్పించు గడువు తేదీ మరియు సమయం: 08.04.2025న మ.3.00గం.లకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ (tender.telangana.gov.in)లో. టెండర్ స్పెసిఫికేషన్ & టెక్నికల్ బిడ్లు తెరుచు తేదీ: 08.04.2025న మ.3.30గం.లకు. కాపుని అర్హతగల ఏజెన్సీలు అన్ని అవసరమైన వివరాలతో పై పేర్కొన్న కాలవ్యవధిలో వారి బిడ్‌ను సమర్పించాలి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, సర్కిల్-14, జోనల్‌ఎం

DIPR R.O.No.12479-PP/CL/ADVT/1/2025-26, Dt:03.04.2025

జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు

కంపెనీ పిటిషన్ నెం. C.P.(CAA)/12/HYD/2025

కంపెనీ అప్లికేషన్ నెం. CA (CAA) No. 07/230/HDB/2025 తో అనుసంధానించబడినది.

కంపెనీల చట్టం, 2013 విషయంలో మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించే ఇతర నిబంధనలతో కలిపి సెక్షన్లు 230-232 కింద చదవబడు పిటిషన్ విషయంలో మరియు నబ్సమృద్ధి ఫైనాన్స్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరర్ కంపెనీ") యొక్క నబ్సాన్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలతో విలీనం పథకం విషయంలో

నబ్సమృద్ధి ఫైనాన్స్ లిమిటెడ్
CIN: U65910TG1997PLCO26442
కంపెనీల చట్టం, 1956 క్రింద విలీనం చేయబడిన ఒక జాబితాచేయని పబ్లిక్ కంపెనీ, రిజిస్టర్డ్ కార్యాలయం: నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం, గ్రౌండ్ ఫ్లోర్, 1-1-61, ఆర్‌టిసి క్రాస్ రోడ్, ముషీరాబాద్, హైదరాబాద్ 500020, తెలంగాణ.

...పిటిషనర్/బదిలీదారు/విలీనం చేసే కంపెనీ

పిటిషన్ పథకం

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230-232 ("పిటిషన్") క్రింద, నబ్సాన్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ లేదా విలీన కంపెనీ") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో నబ్సమృద్ధి ఫైనాన్స్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫరీ కంపెనీ లేదా విలీన కంపెనీ") యొక్క విలీన పథకాన్ని మంజూరు చేయమని కోరుతూ పిటిషనర్ / ట్రాన్స్‌ఫరర్ / విలీనమైన కంపెనీ 21 ఫిబ్రవరి 2025న హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, బెంచ్ ("గౌరవనీయ ట్రిబ్యునల్") ముందు దాఖలు చేసింది మరియు గౌరవనీయ ట్రిబ్యునల్ 13 మార్చి 2025న దీనిని స్వీకరించడమైనది.

ఈ పిటిషన్ ఇప్పుడు 01 మే 2025న గౌరవనీయులైన ట్రిబ్యునల్ ముందు ఉదయం 10.30 గంటలకు లేదా ఆ తర్వాత త్వరలో తుది విచారణకు రానున్నది.

ఈ పిటిషన్‌కు మద్దతు ఇవ్వాలనుకునే లేదా వ్యతిరేకించాలనుకునే ఎవరైనా, గౌరవనీయ ట్రిబ్యునల్ మరియు / లేదా పిటిషనర్ / ట్రాన్స్‌ఫరర్ కంపెనీ / విలీన కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌కు, అతను / ఆమె లేదా అతని / ఆమె న్యాయవాది సంతకం చేసిన తన పేరు మరియు చిరునామాతో పాటు, గౌరవనీయ ట్రిబ్యునల్ మరియు / లేదా పిటిషనర్ / ట్రాన్స్‌ఫరర్ / విలీన కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌కు గౌరవనీయ ట్రిబ్యునల్ నిర్దేశించిన విచారణ తేది 01 మే 2025 నాటికి చేరేలా నోటీసు పంపాలి. అటువంటి వ్యక్తి పిటిషన్‌ను వ్యతిరేకించాలని కోరుకునే చోట, వ్యతిరేకతకు గల కారణాలను లేదా అతని అఫిడవిట్ కాపీని అటువంటి నోటీసుతో పాటు అందించాలి.

నిర్దేశించిన ఛార్జీలు చెల్లించిన తర్వాత పిటిషన్ కాపీని పిటిషనర్ / బదిలీదారు కంపెనీ / విలీన కంపెనీ / చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ద్వారా అందించబడుతుంది.

చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, గ్రౌండ్ ఫ్లోర్, 1-1-61, ఆర్‌టిసి క్రాస్ రోడ్, ముషీరాబాద్, హైదరాబాద్ 500020, తెలంగాణ. లేదా nabsamruddhi@nabard.org కు ఇమెయిల్ చేయండి.

ఈ పిటిషన్ యొక్క పబ్లిక్ నోటీసు కాపీ www.nabsamruddhi.in వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంటుంది.

ప్రదేశం: ముంబై
తేదీ: 04 ఏప్రిల్ 2025

నబ్సమృద్ధి ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
సం/- శ్రీ సుబ్రత్ కుమార్ నంద
డైరెక్టర్

టాటా క్యాపిటల్ లిమిటెడ్

TATA

రిజిస్టర్డ్ చిరునామా: టవర్ ఎ, 11వ అంతస్తు, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: ప్లాట్ నెం.3, 4,5&6, రోడ్ నెం.3, ఆలీ ప్లాజా, లైమ్స్ ఆఫ్ ఇండియా ఎదురుగా, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ఇ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో పాటుగా చదవబడిన రూల్ 9(1) ప్రకారం)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో పాటుగా చదవబడిన రూల్ 9(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.

లోన్ అకౌంట్ నెంబర్: టిసిఎఫ్‌ఎల్045300001219487 మెసర్స్ యాదాద్రి అగ్రో ఫార్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయినటువంటి టాటా క్యాపిటల్ లిమిటెడ్ (టిసిఎల్) కంపెనీల చట్టం,1956లోని నిబంధనల ప్రకారం వ్యవస్థీకరణ జరిగింది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం పెనిన్సులా బిజినెస్ పార్క్, టవర్ ఎ, 11వ అంతస్తు, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013 మరియు దీని యొక్క బ్రాంచ్ కార్యాలయం "బ్రాంచ్"లో నున్నది. కంపెనీల చట్టం,2013లోని వర్తించదగిన నిబంధనలను అనుసరించి మరియు వీటితో పాటుగా చదవబడిన సెక్షన్ 230 నుండి 232 మరియు వీటితో పాటుగా చదవబడిన సెక్షన్ 66 ప్రకారం సెషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) వారు తేదీ:24-11-2023న జారీ చేసిన ఆదేశాలు అనుసరించి టాటా క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("టిసిఎఫ్‌ఎల్") మరియు టాటా క్లీన్‌టెక్ క్యాపిటల్ లిమిటెడ్("టిసిఎల్") యొక్క స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌తో పాటుగా ట్రాన్స్‌ఫరర్స్ మరియు టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్") ట్రాన్స్‌ఫరీగా మార్పుకు కోసం మంజూరు చేయడమైనది. దీనిలోని నిబంధనలకు అనుగుణంగా, టిసిఎఫ్‌ఎల్ మరియు టిసిఎల్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీలు) వీటి యొక్క అండర్‌రిటర్న్‌లు అనుగుణంగా టిసిఎల్‌తో మెర్జ్ చేయడం జరిగింది. సదరు మెర్జింగ్ గేయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన, రికార్డు తేదీ 01-01-2024 తేదీ నుండి అండర్‌రిటర్న్ చేయబడినవి. పైన పేర్కొన్న అనేకరకాల అనుగుణంగా మరియు స్కీమ్ ప్రకారం, టిసిఎఫ్‌ఎల్‌చే ట్రాన్స్‌ఫరీ అగ్రో ఫార్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (టిఎఫ్‌ఎల్) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 నుండి 232 మరియు వీటితో పాటుగా చదవబడిన సెక్షన్ 66 ప్రకారం సెషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) వారు తేదీ:24-11-2023న జారీ చేసిన ఆదేశాలు అనుగుణంగా టాటా క్యాపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్ ("టిసిఎఫ్‌ఎల్") మరియు టాటా క్లీన్‌టెక్ క్యాపిటల్ లిమిటెడ్("టిసిఎల్") యొక్క స్కీమ్ ఆఫ్ అరేంజ్‌మెంట్‌తో పాటుగా ట్రాన్స్‌ఫరర్స్ మరియు టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్") ట్రాన్స్‌ఫరీగా మార్పుకు కోసం మంజూరు చేయడమైనది. దీనిలోని నిబంధనలకు అనుగుణంగా, టిసిఎఫ్‌ఎల్ మరియు టిసిఎల్ (ట్రాన్స్‌ఫరర్ కంపెనీలు) వీటి యొక్క అండర్‌రిటర్న్‌లు అనుగుణంగా టిసిఎల్‌తో మెర్జ్ చేయడం జరిగింది. సదరు మెర్జింగ్ గేయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన, రికార్డు తేదీ 01-01-2024 తేదీ నుండి అండర్‌రిటర్న్ చేయబడినవి. పైన పేర్కొన్న అనేకరకాల అనుగుణంగా మరియు స్కీమ్ ప్రకారం, టిసిఎఫ్‌ఎల్‌చే ట్రాన్స్‌ఫరీ అగ్రో ఫార్మ్స్ ప్రయివేట్ లిమిటెడ్ (టిఎఫ్‌ఎల్) కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల ప్రకారం వ్యవస్థీకరణ జరిగింది. దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం పెనిన్సులా బిజినెస్ పార్క్, టవర్ ఎ, 11వ అంతస్తు, గణప